ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -298 పేజీలు - 08 వెల - 06/- శనివారం 1 ఫిబ్రవరి 2025

ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం
వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి
బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
25 కోట్ల మందిని దారిద్య్రం నుంచి బయటకు తీసుకొచ్చాం
3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం
ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

2లో



న్యూఢిల్లీ, జనవరి 31: సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు.

అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన

రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పడంలేదు: సీఎం చంద్రబాబు
కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచన

సీఎం చంద్రబాబు కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో, ఈ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్ లను భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఏ ఎన్నిక వచ్చినా అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. ఇచ్చిన హామీలపై కృషి చేయాల్సిన అవసరం ఉందని, అయితే రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడంలేదని నేతలతో అన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకుంటూనే హామీలు అమలు చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, గాడి తప్పిన వ్యవస్థలను ఇప్పుడు చక్కదిద్దుతున్నామని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

అత్యంత శక్తివంతమైన దేవత వాసవీ కన్యకాపరమేశ్వరి

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

పెనుగొండ,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ జిల్లాలోని పెనుగొండలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. మిగతాది 2లో...

సీఐడీ మాజీ డీజీ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపుకు నిర్ణయం

2లో

'జనంలోకి జనసేన'

ఫిబ్రవరి 2న పుంగనూరు నియోజకవర్గంలో జనసేన బహిరంగ సభ
సోమల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సభ

అమరావతి,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్
చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ఫిబ్రవరి 2న 'జనంలోకి జనసేన' బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ భారీ బహిరంగ సభకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నియోజకవర్గంలోని సోమల మండలం కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లో ఈ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో నాగబాబుతో పాటు తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన చిత్తూరు జిల్లా ముఖ్య

నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు

2లో

తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు

ఆర్జిత సేవలు, విఐపి దర్శనాలు రద్దు
- టిటిడి పాలకమండి నిర్ణయం

2లో

ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డిఎస్సీ నోటిఫికేషన్

టీచర్ల బదిలీలపై ట్రాన్స్‌ఫన్ యాక్ట్ తీసుకొస్తాం
జగన్ ఫీజు బకాయిలు 3వేల కోట్లు పెట్టారు
విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి

అమరావతి,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్
రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మార్చిలో పక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. మిగతాది 2లో...

నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీశ్ కుమార్ గుప్తా

ఏపీ పోలీస్ బాస్ గా హరీశ్ కుమార్ గుప్తాను నియమించిన ప్రభుత్వం

అమరావతి,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్
ఏపీ కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తాబాధ్యతలు స్వీకరించారు. ఇవాళ కుటుంబ సభ్యులతో కలిసి తన ఛాంబర్ లోకి ప్రవేశించిన ఆయన, లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు పోలీసు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీకాలం నేటితో ముగిసింది. ఇవాళ ఆయనకు పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది.

ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటుచేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహకార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచిందిభావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్దతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

అత్యంత శక్తివంతమైన దేవత వాసవీ కన్యకాపరమేశ్వరి

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కలియుగ పార్వతీదేవిగా అహింసా, శాంతి, సంపద గురించి చాటి చెప్పిన దేవతా వాసవి కన్యకా పరమేశ్వరి అని అన్నారు. 2600 ఏళ్ల క్రితం అహింస జరగకూడదని 102 మంది గోత్రీకులతో ఆత్మార్పణ చేసుకున్న మహిమాన్వురాలు వాసవి కన్యకాపరమేశ్వరి అని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆర్యవైశ్యులే కాకుండా అందరి భక్తుల మన్ననలు పొందుతున్న ఏకైక దేవత వాసవి కన్యకా పరమేశ్వరి అని చెప్పారు. తొలిసారిగా వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారిని దర్శించుకోవడం ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆర్యవైశ్యులు సమాజంలో కష్టపడి పనిచేసి నీతి నిజాయితీగా సంపాదించిన సంపాదనలో సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేయటం వారి రక్తంలోనే ఉందన్నారు. ఆర్యవైశ్యులు ధనాన్ని ధర్మ కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని కొనియాడారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి తెలివితేటలతో అభివృద్ధి పరచాలన్నది ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం ప్రభుత్వం వాట్సప్ గవర్నర్స్ ప్రారంభించామని తెలిపారు. ఫోన్లలో పోస్టు చేసిన మెసేజ్‌కు తక్షణమే సమాధానం ఇస్తామన్నారు. 2047 విజన్ 2.0 స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నది ఆర్యవైశ్యులే అని వెల్లడించారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని ఆ కన్యకా పరమేశ్వరుని మొక్కుకున్నానన్నారు. అమ్మ ఆశీస్సులతో ఈ పెనుగొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. ఉండవల్లి నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పెనుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు నేతలు ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డీఎస్సీ నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. 'మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది' అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు. ఇదిలావుంటే పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. 'మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు

ఆర్జిత సేవలు, విఐపి దర్శనాలు రద్దు - టిటిడి పాలకమండి నిర్ణయం

తిరుమల,,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ రథసప్తమిని పురస్కరించుకుని రెండు లక్షల మంది వస్తారని అంచనా వేశామని టిటిడి ఛైరమన్ బిఆర్ నాయుడు అన్నారు. రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామన్నారు. టైం స్లాట్ టికెట్స్‌ను ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు రద్దు చేశామని తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించు కుని ఏర్పట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ చైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4వ తేది జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించి నట్లు తెలిపారు. సప్త వాహనాలపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో ఊరేగి దర్శన భాగ్యం ఇస్తారని అన్నారు. రథసప్తమి నాడు ఉదయం 6:44 గంటలకు సూర్యోదయ గడియలు రానున్నాయని.. ఈ ఘడియల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయని చెప్పారు. రథసప్తమి సందర్భంగా 1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పార్కింగ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించామని వెల్లడించారు. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నపానీయాలు వితరణ చేస్తామన్నారు. ఆలయ మాడ విధుల్లో చలవపందిళ్లు ఏర్పాటు చేశామని.. 8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతామన్నారు. తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

సీఐడీ మాజీ డీజీ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపుకు నిర్ణయం

అమరావతి,,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ ఏడాది మే 31 వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంజయ్ సస్పెన్షన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ధారించింది. సంజయ్ సస్పెన్షన్‌పై నియమించిన కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగించాలని కమిటీ నిర్ణయించింది. దీంతో సంజయ్ సస్పెన్షన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ మాజీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా ఉన్న సమయంలో పలు అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదికను పరిశీలించిన ప్రభుత్వం ఆయన కేసును ఏసీబీకి అప్పగించింది. కేసు నమోదు చేసిన ఏసీబీ ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయని నివేదిక ఇవ్వడంతో పాటు ఆయనపై క్రిమినల్ కేసును నమోదు చేసింది. దీంతో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆయన సస్పెన్షన్‌ను కేంద్రహోంమంత్రిత్వ శాఖ కూడా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో సంజయ్ సస్పెన్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశమై.. ఆయన సస్పెన్షన్‌ను పొడిగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మే 31 వరకు పొడిగిస్తూ కమిటీ సిఫార్సు చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. కాసేపటి క్రితమే సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ఆర్డర్స్ పాస్ చేసింది సర్కార్.

నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు

అమరావతి,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరఫున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి నేడు ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం కానున్నారు. ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రతి పార్టీ తమ అగ్రనాయకులను రంగంలోకి దింపుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికలకు మరి కొన్ని రోజులు మాత్రమే ఉండడంతో జోరుగా ప్రచారం సాగుతోంది. పోటాపోటీలు ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రకటిస్తూ ఓటర్లను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిభ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు... సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు తీవ్ర నిరాశ

వల్లభనేని వంశీ అనుచరుల అరెస్ట్
వంశీపైనా ఆరోపణలు
ముందస్తు బెయిల్ కోసం నిందితుల ప్రయత్నాలు
హైకోర్టు ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు

అమరావతి,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

ఈ కేసులో వైసీపీ నేతలు గతంలో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కింది కోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ, వారి బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దాంతో, హైకోర్టు ఉత్తర్వులపై 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం... ఈ కేసులో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైకోర్టు చెప్పినట్టే నిందితులు ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అయితే వైసీపీ నేతలకు కొద్ది మేరకు ఊరట కలిగిస్తూ... ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు రెండు వారాల గడువు ఇచ్చింది. రెండు వారాల వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసు మెరిట్స్ లోకి తాము వెళ్లడం లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ వెల్లడించారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. వంశీపైనా ఆరోపణలు ఉండడంతో ఆయన కూడా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టండి

మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి

కర్నూలు, ప్రతినిధి జనవరి 31(రిపబ్లిక్ న్యూస్) గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు..

శుక్రవారం ఉదయం సునయన ఆడిటోరియంలో వివిధ ఐసిడిఎస్ అంశాల అమలు పై మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి తో కలిసి మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్ లతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లోని పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మంచి పోషకాహారాలు అందిస్తున్నారన్నారు.. ఈ పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు రక్తహీనత, బరువు తక్కువ వంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.. కావున అంగన్వాడి సెంటర్ లలో ఉన్న టీచర్లు, హెల్పర్లు నిబద్ధతతో పనిచేసి గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పోషకాహారము సక్రమంగా అందజేయలన్నారు.. అదే విధంగా పోషకాహారమే కాకుండా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యంగా ఉండే విధంగా పలు సూచనలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉంచే విధంగా సూపర్వైజర్లు, సిడిపివో లు సక్రమంగా బాధ్యత నిర్వహించాలన్నారు.. దేశంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీ సెంటర్లలో మంచి పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు.. చిన్నపిల్లల మెదడు 1000 రోజుల లోపల అభివృద్ధి చెందుతుందని, అంత లోపల పిల్లలకు సరైన పోషకాహారము అంగన్వాడీ కేంద్రాలలో అందించాలన్నారు..తల్లి విద్యావంతురాలు అయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.బాల్య వివాహాలు, మేనరిక వివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నావని, ప్రస్తుతానికి 50 సంవత్సరాలు పూర్తి అయినదన్నారు.. కావున రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకుండా చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను దేశంలో అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఐసిడిఎస్ యొక్క కార్యక్రమాలు చాలా సక్రమంగా జరుగుతున్నప్పటికీ కొన్ని ప్రదేశాలలో పిల్లలు బరువు తక్కువగా, ఎత్తు

తక్కువగా ఉండటం గర్భిణీ స్త్రీలు రక్తహీనత బాధపడటం వంటి సంఘటనలు ఇంకా చూస్తున్నామన్నారు. వీటిని వెంటనే తగ్గించే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది సమిష్టిగా చర్యలు తీసుకొని చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు బాగు ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

అనంతరం డైరెక్టర్ మండలాల వారీగా అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న త్రాగునీరు, టాయిలెట్స్, కరెంటు మొదలగు విషయాలపై మరియు పిల్లల ఎత్తు, బరువు, రక్తహీనత, గర్భిణీ స్త్రీల రక్తహీనత పోషకాహార సరఫరా మరియు పిల్లల ఆరోగ్య పరిస్థితుల అంశాల పై సమీక్ష నిర్వహించి వారు వెనుకబడిన విషయాలలో తగు సూచనలు ఇచ్చారు..జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు అందించే పోషకాహారం నాణ్యతగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు..

కర్నూలు శ్రీరామ నగర్ లో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం

కర్నూల్ లో ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు పట్టణ లోని శ్రీరామ నగర్ లో జరుగుచున్న ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాన్ని డెమో శ్రీనివాసుల శెట్టి పాల్గొన్నారు,. ఈ సందర్భముగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రై డే కార్యక్రమ లో బాగుగా ఆరోగ్య సిబ్బంది పరిధిలోని వార్డులను సందర్శించి ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వలు లేకుండ పూర్తిగా తొలగించి దోమలు పెరుగుదలను అరికట్టవిధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అంతేకాకుండా ప్రజలకు గృహ పరిసరాలలో పాత టైర్లు , కొబ్బరి చిప్పలు , పాతడబ్బాలు , ఉపయోగించని రోళ్ళు మొదలైనవి లేకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వివరాలను ఫ్రైడే - డ్రై డే app నందు క్రమంతప్పక అప్ లోడ్ చేయాలని, ఒకవేళ నీటి నిల్వలు గల ప్రాంతలను గుర్తించినట్లు అయితే ఆ వివరాలను వెక్టార్ కంట్రోల్ హైజిన్ app నందు అప్ లోడ్ చేసి మరియు సంబంధిత వార్డు సచివాలయ సెక్రెటరీ ద్వారా సమస్య పరిష్కారం అగునట్లు చూడాలని ఆదేశించారు. దోమల వలన వ్యాప్తి చేందు వ్యాధులు మలేరియా , డెంగ్యు, చికున్ గున్యా , బోదకాలు , మెదడు వాపు లను అరికట్ట వచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి గారు, ఆరోగ్య విద్య బోధకురాలు పద్మావతి గారు,ఆరోగ్య కార్యకర్త పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి బాలల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు

దిక్కుమొక్కు లేని చిన్నారులను చేరదీసి వారిని ప్రయోజకులుగా చేయడమే ఈ ఆకస్మిక తనిఖీలు

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్) వీధి బాలల దినోత్సవం సందర్భంగా ఈ రోజు కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కర్నూలు అర్బన్ తహసీల్దార్ ఈ. వెంకట లక్ష్మి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ యం. శివరామచంద్ర రావు, మహిళ పోలీస్ ఎస్. ఐ. రమణా రావు, సి.డబ్ల్యు.సి.మెంబర్ వెంకట రాముడు వారి ఆధ్వర్యంలో, వీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి కొత్త బస్టాండ్, పాతబస్టాండ్, రాజ్ విహార్, రైల్వే స్టేషన్, చిల్డ్రన్ పార్క్, భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ఏరియాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాను బాల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఎవ్వరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా వీధి బాలలు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు తెలుపవలసినదిగా కోరుచున్నామని తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల వారందరూ పాల్గొన్నారు.

కానుక తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరణ చేసిన

నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యేగిత్త.జయసూర్య.

పాములపాడు జనవరి-31 (రిపబ్లిక్ న్యూస్):- నందికొట్కూరు నియోజవర్గం, అల్లూరు గ్రామంలోని, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి స్వగృహంలో,కానుక తెలుగు జాతీయ దినపత్రిక(ఏపీ-తెలంగాణ)-2025 క్యాలెండర్లను నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరణ చేయడంజరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త. జయసూర్య మాట్లాడుతూ కానుక తెలుగు జాతీయ దినపత్రిక మంచి వార్త కథనాలతో, నిజాలను నిర్భయంగా రాస్తూ ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఈ కానుక తెలుగు జాతీయ దినపత్రిక రాజకీయ నాయకులు, సామాజికవేత్తల, సమాజసేవకుల, విజ్ఞానవంతుల, రచయితల, గాయకుల వంటి వారి అందరి కలలను ఈ ప్రపంచానికి తన వార్తా కథనాల ద్వారా తెలియజేస్తూ, వారందరి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, అందరి మండలాలు పొందడం, మరియు మంచి గుర్తింపు తెచ్చుకోవడం చాలా గర్వకారణం అన్నారు. వార్తాపత్రికలు దేశ స్వాతంత్రానికి పూర్వం నుండి నేటి వరకు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో జరిగిన సంఘటనలు మొదలుకొని దేశ, జాతీయ అంతర్జాతీయ వార్తలు అందించడంలో వార్తాపత్రికలది కీలకపాత్ర అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులకు వార్తాపత్రికలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఒక వ్యక్తి గొప్ప వ్యక్తి, మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలంటే వార్తాపత్రికలదే కీలకపాత్ర అన్నారు. ఈరోజు ఈ కానుక జాతీయ దినపత్రిక క్యాలెండర్లు తమ తోటి స్నేహితులతో, నాయకులతో, పత్రికా విలేకరులతో, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరణ చేయడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. ఈ క్యాలెండర్ల ఆవిష్కరణ తెలుగుదేశం పార్టీ నాయకులు లాయర్ జాకీర్ హుస్సేన్, కొత్తపల్లి మండల కన్వీనర్ నారపురెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.మద్దిలేటి, టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకట రమేష్,కానుక తెలుగు దినపత్రిక ఉమ్మడి కర్నూలు జిల్లా స్టాఫ్ రిపోర్టర్-ఎస్.షర్ఫుద్దీన్ అలి, తుమ్మలూరు మాజీ ఎంపీటీసీ, నియోజవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూల్లో హైకోర్టు బెంచ్ కు సన్నాహాలు

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్) కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు పి. హనుమంతరావు చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐ.టి విద్యాశాఖ మంత్రివారా లోకేష్ బాబు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెంచ్ ఏర్పాటు కోసం మొదట రాష్ట్ర మంత్రిమండలిలో ఆ తర్వాత శాసనసభలో తీర్మానం చేశాన్నారు. ఈ ప్రతిపాదనపై అభిప్రాయాలను తెలిపేందుకు కాంపిటెంట్ అథారిటీ (హైకోర్టు న్యాయమూర్తుల-ఫుల్ కోర్ట్) ముందు ఈ వ్యవహారాన్ని ఉంచాలని గతేడాది అక్టోబరు 28 న హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కు లేఖ రాశారని, దానికి స్పందనగానే ఇప్పుడు 15 మంది న్యాయ మూర్తులకు సరిపడా సౌకర్యాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేయమని హైకోర్టు రిజిస్ట్రార్ అడిగారన్నారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ వేగం అందుకొని ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం నిబద్ధత పాటించిందని హనుమంతరావు అన్నారు.

సెయింట్ జోసెఫ్ మహిళా డిగ్రీ కళాశాల లో డ్రగ్ అబ్యూస్, సైబర్ నేరాలు, అంశాలపై అవగాహనా సదస్సు

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్) కర్నూల్ శాఖ-సెట్కూరు ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ మహిళా డిగ్రీ కళాశాల, ఆత్మకూరు రోడ్డు, కర్నూలు నందు మత్తు పదార్థాల వినియోగం - వాటి అనర్థాలు, మహిళలపై లైంగిక వేధింపులు, మహిళలు %ఠ% బాలికల అక్రమ రవాణా, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్ అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది..

ఈ సందర్భంగా సుధీర్ బాబు ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ప్రొహిబిషన్ %ఠ% ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం, మహిళలపై లైంగిక వేధింపులు, సైబర్ క్రైమ్ నేరాలు ఎక్కువయ్యాయని ముఖ్యంగా విద్యార్థులు, యువత ఎక్కువ బలి అవుతున్నారని యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు . %ఈశ్రాశాల ఐబ్రా% మహబూబ్ బాషా, మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఆదిలక్ష్మి గారు, సీఈఓ సెట్కూరు శ్రీమతి దీప్తి మొదలగు బాలికలు, మహిళలు సోషల్ మీడియా లో తమ ఫోటోలు అప్లోడ్ చేయకూడదని, వాటి వల్ల మహిళల ఫోటోల మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశాలు ఉన్నాయని, బహుమతులు, స్పెషల్ ఆఫర్లు అంటూ మొబైల్ ద్వారా వచ్చే ఎటువంటి లింక్లను క్లిక్ చేయవద్దని, ఈ మధ్య కాలంలో మొత్తం సమాచారాన్ని సేకరించి వేధించడం ఎక్కువగా జరుగుచున్నదని మాట్లాడుతూ బాలికలు, మహిళలు విపత్కర పరిస్థితులలో భయపడకుండా ధైర్యంగా తిరుగబడాలని, సైబర్ నేరాలు, డ్రగ్ వలన అనర్థలు మొదలగు వాటిపై విపులంగా వివరించారు. మహిళలపై వేధింపులు సైబర్ క్రైమ్ నేరాలు మీ దృష్టికి వచ్చిన లేదా మీకు జరిగినపుడు ప్రభుత్వం ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన 181, 1098, 1930, 100 మొదలగు టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా వెంటనే సంప్రదిస్తే తక్షణ చర్యలు తీసుకొనబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా!! విజయ సూరి , %చీరా% ప్రోగ్రాం అధికారిణిలు శ్రావణి, విజయ మరియు ఇతర అధ్యాపకులు మరియు దాదాపు 350 మంది విద్యార్థులు, సెట్కూరు సూపరింటెండెంట్ శ్యాంబాబు, శ్రీనివాస సింగ్ మొదలగు పాల్గొన్నారు

క్లస్టర్ యూనివర్సిటీ కాన్వకేషన్ వాయిదా

వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్) ఫిబ్రవరి 8న జరగవలసిన క్లస్టర్ యూనివర్సిటీ కాన్వకేషన్ వాయిదా వేయమని గవర్నర్ ఆఫీస్ నుండి ఆదేశాలు అందాయని ఉపకులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ తెలిపారు. కాన్వకేషన్ ఎప్పుడు నిర్వహించేది గవర్నర్ నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత తెలియజేస్తామన్నారు. కాన్వకేషన్ కి అప్లై చేసిన యు జి, పి జి విద్యార్థులకు తదుపరి కాన్వకేషన్ నిర్వహించే తేదీ ఈ మెయిల్, ఫోన ల ద్వారా ముందుగా నే తెలుపబడుతుందని వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ తెలిపారు.

రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు రెండేళ్లు వాయిదా వెయ్యాలి : బిల్డర్స్ అసోసియేషన్

కొనేవారు లేక నిలిచి తేపోయిన

1000భవనాలు వందల ఇళ్లకు టులెట్ బోర్డులు.:PPSS

కర్నూలు ప్రతినిధి జనవరి 31(రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణరంగం సంక్షోభంలో పడి వడ్డీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో బిల్డర్స్ ఉన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ పెంచడం భావ్యం కాదని కనీసం రెండేళ్లయిన వాయిదా వేయాలని బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ బ్రిజేష్ సింగ్ జిల్లా రిజిస్టర్ చెన్నకేశవరెడ్డిని కోరారు. ఈరోజు ఉదయం బిల్డర్స్ అసోసియేషన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం జిల్లా రిజిస్ట్రార్ గారికి వినతి పత్రం ఇచ్చారు. మాట్లాడుతూ నిర్మాణరంగం సంక్షోభంలో ఉన్నందున బిల్డర్స్ తో పాటు వేలాది మంది వర్కర్స్ కూడా ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైస్ మిల్లు యజమానుల సంఘం గౌరవాధ్యక్షులు ఆర్.వి బ్రహ్మయ్య, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, కే మధుసూదన్, బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎం యాకోబ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా దాదాపు వేయి వరకు భవనాలు కొనేవారు లేక నిలిచిపోయాయన్నారు. కర్నూలు నగరంలో ఎన్నడూ లేని విధంగా వందలాది ఇళ్లకు టూలేట్ బోర్డులు కనిపిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం అద్దె విలువ నుండి ఆస్తి విలువపై ఇంటి పన్నులు విధించే చట్టం తెచ్చింది. దీనివల్ల రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగినప్పుడల్లా ఇంటి పన్నులు కూడా పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్లు పెరగడం వల్ల కార్పొరేట్ సంస్థలు ఆస్తి విలువను చూపించి వందల వేల కోట్లు బ్యాంకుల నుండి అప్పు తెచ్చుకోవడానికి ఉపయోగపడుతుందని విమర్శించారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ బృందంలో బిల్డర్స్ గోరంట్ల రమణ, చంద్రమౌళి, పి పి ఎస్ ఎస్ నాయకులు సి వి వర్మ ఏ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఉద్యమించండి

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)
కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు కార్మికులకు పిలుపునిచ్చారు ఫిబ్రవరి 5వ తేదీన జరుగు దేశ వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికులకు నష్టదాయకమైన విధానాలను మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినప్పటికీ కార్మిక వర్గం తిరగబడడం తో ఇప్పటివరకు నిలిపివేసిన కార్మిక కోడ్లను ఏప్రిల్

నుండి అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరగబడాలని కోరారు ఒక యూనియన్ రిజిస్ట్రేషన్ కి అనుమతి కోరుతూ అప్లికేషన్ పెట్టిన 45 రోజులలో రిజిస్ట్రేషన్ జరిగేదని ఇప్పుడు ఎన్ని రోజులైనా పెండింగ్లో పెట్టే విధంగా కోడ్లను మార్చి వేశారని ఆయన విమర్శించారు సామ్సంగ్ యూనియన్ ఆ పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ చేయకుండాతాశ్చర్యం చేశారని సాంసంగ్ కంపెనీ కార్మికులు అనేక పోరాటాలు చేసి 32 రోజులు సమ్మె చేసి యూనియన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని అన్నారు ఆ రకంగా ప్రతి యూనియన్ చేసుకోవడం సాధ్యమేనా అని ఆయన ప్రశ్నించారు అదే యాజమాన్యానికి సంబంధించిన యూనియన్ ను రెండు రోజుల్లోనే రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారని, దుయ్యబట్టారు ఈ రకంగా కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ దేశాయ్ ఈరన్న వెంకట్ జిల్లా నాయకులు ప్రభాకర్, జయ నాగేశ్వరరావు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూల్ కు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, గౌరవనీయులు సూర్య కుమారి మేడం కమిషనర్ గౌరవనీయులు వేణుగోపాల్ రెడ్డి కర్నూల్ కి వచ్చిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచక 6 సంవత్సరాలు అయిందని, కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచక 15 సంవత్సరాల అయిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేపటి నుండి ఆరో తేదీలోగా, జరిగే బడ్జెట్ సమావేశాలలో, అంగన్వాడి టీచర్ల కనీస వేతనాలు ఇవ్వాలని గ్రాజి డ్యూటీ అమలు చేయాలని, సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేయాలని, ఉచిత గ్యాస్ వర్తింపచేయాలని, తెలుగుదేశం గవర్నమెంట్ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ 6 పథకాలు కూడా, చేయాలని మన పొరుగు రాష్ట్రం తెలంగాణ గవర్నమెంట్ అంగన్వాడి టీచర్ల హెల్పర్ల వేతనాలు పెంచిందని, మన కూటమి ప్రభుత్వం కూడా, ఉద్యోగులకు%గా=జ% పెంచిందని, మరి అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు, 50 సంవత్సరాల

నుండి పనిచేస్తున్నప్పటికీ, నేటికీ గౌరవ వేతనం పేరుతో, మూడు నాలుగు యాప్స్ లలో, పనిచేస్తున్నామని, నారా లోకేష్ గారు, ఉపాధ్యాయులకు, ఒకే యాప్ లో పని చేసే విధానం తెచ్చామని, చెప్పారు. అంగన్వాడి సెంటర్లకు టీచర్లకు, మూడు నాలుగు యాప్లలో పని చేయడం 2%gb% మొబైల్స్ లో పనిచేయడం చాలా ఇబ్బంది అయిందని, యాప్స్ అన్నింటినీ కుదించి ఒక యాప్ గా సవరించాలని, ప్రతినెలా ఐదో తేదీ లోపు గౌరవ వేతనాలు, సెంటారెన్సు కరెంట్ బిల్లులు, ఈవెంట్ బిల్లులు వర్కర్ల ఖాతాలో జమ చేయాలని, అంగన్వాడి చిన్నారులకు వండి వడ్డించడానికి, ప్రస్తుతం ఇస్తున్న రెండు రూపాయల 30 పైసలు, ప్రస్తుతం ఉన్న రేట్లు దేనికి సరిపోడం లేదని తక్షణమే మెనూ రేట్లు పెంచాలని, రేషన్ షాప్ లలో నాణ్యమైన సరుకులను అంగన్వాడి సెంటర్లకు చేర్చాలని, ప్రజా సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగిన నమోదును తొలగించాలని, అంగన్వాడి కేంద్రాలకు ప్రింటెడ్ రికార్డ్స్ ను వెంటనే ఇవ్వాలని, పంట పాత్రలు 20 సంవత్సరాల క్రిందటి ఇచ్చారని , కర్నూలు జిల్లాలోని అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని,వెంటనే పై సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈరోజు కర్నూలు సునయనలో గౌరవనీయులు కలెక్టర్ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి jలలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడేశ్వరిలు ప్రిన్సిపల్ సెక్రెటరీ , కమిషనర్ వినతిపత్రం ఇచ్చారు.

బి. టి. ఆర్. నగర్ లో డ్రైనేజీ కాలువలు, సిమెంట్ రోడ్లు వేయాలని అదనపు కమిషనర్ కి వినతి : -సిపిఎం

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు నగరంలోని 19, 20 వార్డుల పరిధిలోని బి టి ఆర్ నగర్ లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కోరుతూ సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో అదనపు కమిషనర్ ఆర్ జీ వి. కృష్ణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదనపు కమిషనర్ గారికి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు, వార్డు శాఖ కార్యదర్శి బి రాధాకృష్ణ గారులు బి టి ఆర్ నగర్ లో డ్రైనేజీ కాలువలు, రోడ్లు సమస్యను వివరిస్తూ బి టి ఆర్ నగర్ ఏర్పడి 30 సంవత్సరాలు కావస్తున్న కాలనీలో డ్రైనేజీ కాలువలు నిర్మించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించారని చాలా కాలంగా

అనేక అర్జీలు ఇచ్చిన అధికారులు శ్రద్ధ చూపడం లేదని,డ్రైనేజీకాలువలులేకపోవడం వల్ల ఇళ్లలోని మురుగు నీరుఅంతా ఇళ్లమధ్యనేనిలిచిపోయి దుర్గంధ వాసనవెద జల్లుతూ దోమలకు, పందులకు నిలయాలుగా మారి ప్రజలుఅనారోగ్యాల బారినపడుతున్నారు. డ్రైనేజీ కాలువలు నిర్మించి ప్రజలను అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాలని అన్నారు. రోడ్లు వేయాలని గతంలో అర్జీ ఇచ్చిన సందర్భంగా 2021లో మెటల్ రోడ్డు వేశారు. మెటల్ రోడ్డు వేసి సిమెంట్ రోడ్డు వేయడము మరిచారు. ప్రజలకు అసౌకర్యంగా ఉన్నటువంటి రోడ్డును వెంటనే సిమెంట్ రోడ్డు వేసి ప్రజలకు సౌకర్యంగా చేయాలని వారు కమిషనర్ ని కోరారు. అదనపు కమిషనర్ గారు స్పందించి మాట్లాడుతూ వీలైనంత త్వరలో డ్రైనేజీ కాలువలు,సిమెంట్ రోడ్డు వేయడానికి చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు. వార్డు నాయకులు ఈ. ఎల్. ఎస్. రత్నమ్మ, ఎం. సుబ్బరాయుడు, ఎస్.మాలిక్, సతీష్, మొదలగు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో చేసిన సేవలు వారి పదవికి గుర్తింపునిస్తాయి : ఎంఈఓ.

పదవి విరమణ చేసిన లాల్ బేగం.

వెలుగోడు జనవరి 31 రిపబ్లిక్ న్యూస్: ఏ ఉద్యోగికైనా విధి నిర్వహణలో అందించిన సేవలే వారి పదవికి గుర్తింపు తెస్తాయని మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ అన్నారు. వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం నాడు లాల్ బేగం పదవి విరమణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ హెగ్డే ఆధ్వర్యంలో పదవి విరమణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ లాల్ బేగం పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పి, మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పదవీ విరమణ చేస్తున్న లాల్ బేగం మాట్లాడుతూ తనకు తన సహచరుల సహకారం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని విద్యలో ప్రగతి సాధించాలన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం లాల్ బేగం ను పూలమాలలు దృశ్యాలు వాళ్ళతో ఘనంగా సన్మానించారు. బంధుమిత్రులు శ్రేయోభిలాషులు కార్యక్రమంలో పాల్గొని ఆమెను శాలువలు పూలమాలలతో సన్మానించారు. రేగడ గూడూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా ఆమెను సన్మానించారు.ఈ పదవి విరమణ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ అజీజ్, ప్రధానోపాధ్యాయుడు మక్బుల్ భాష, ఉపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి , రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొహమ్మద్ అలీ ఉపాధ్యాయులు మొయినుద్దీన్, రవిశంకర్, నరసింహులు, మొహమ్మద్ ఫైజుల్ల ,ఆచారి ,అహ్మద్ హుస్సేన్ తదితర ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.ం

వేల్పనూరు పీహెచ్సీ ని ఆకస్మిక తనిఖీ చేసిన...డిఎంహెచ్ఓ.

వెలుగోడు జనవరి 31 రిపబ్లిక్ న్యూస్ :వేల్పనూరు ప్రభుత్వ వైద్యశాలను శుక్రవారం నాడు డి ఎం హెచ్ ఓ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీ అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్, కోల్డ్ చేయిన్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు . పీహెచ్సీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యశాల సిబ్బంది డాక్టర్ జహీర్ వలి ఫీల్డ్ విజిట్ లో భాగంగా గుంతకందాల గ్రామములో ఉన్నారని డి ఎం హెచ్ ఓ కు తెలిపారు . వైద్యశాలలో డెలివరీస్ ఇంప్రూవ్ చేయాలని,ఎల్ సి డి సి సర్వే, ఎన్ సి డి సి సర్వే, ఆర్.బి.ఎస్, డ్రై డే ఫ్రైడే,పి ఎం జె వై కార్డ్స్ లా వివరాలను అడిగి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ప్రణీత్, ఎంపీహెచ్ఈ శ్రీనివాసులు , ల్యాబ్ టెక్నీషియన్ శ్యామ్ , స్టాఫ్ నర్స్ అనిత , ఎం పి హెచ్ ఎ రామాంజనేయులు లతోపాటు వైద్య సిబ్బందికీ తగు సూచనలు ఇచ్చారు.

ఐదుగురు ఉపాధ్యాయుల లతోపాటు హెచ్ఎం కు షోకాజ్ నోటీసు ఇచ్చిన డిఇఓ.

వెలుగోడు జనవరి 31 రిపబ్లిక్ న్యూస్ :
ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ ను ఏర్పాటు చేసి ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు పదో తరగతి విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులతో స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం నాడు జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయులు ఐదు మంది లేకపోవడంతో వారందరి పాటు ప్రధానోపాధ్యాయుడు కు కూడా షోకాజ్ నోటీసులను జారీ చేశారు .అనంతరం మోడల్ స్కూల్, కస్తూరిబా బాలికల పాఠశాల లోని స్టడీ అవర్స్ ను పరిశీలించి స్టడీ అవర్స్ పై ఆయన తన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతిలో 100% రిజల్ట్ వచ్చేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలన్నారు.

ఫిబ్రవరి 5న వైయస్సార్సీపి "ఫీజుపోరు పోస్టర్" ఆవిష్కరించిన

నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి

నంద్యాల :: ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్):
నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయం నందు విద్యార్థి విభాగం నాయకులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" పోస్టర్ ఆవిష్కరించారు.. విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసనగా ఫిబ్రవరి 5న విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నంద్యాలోని ఉదయానంద హోటల్ దగ్గర నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రులు మరియు వైఎస్సార్ సీపీ నాయకులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు మరియు వైఎస్ఆర్సిపి అనుబంధం విభాగాల జిల్లా మరియు మండల అధ్యక్షులు మరియు వైయస్సార్సీపీ కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రత్యేక పూజలు

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతి సమేతంగా పూల బజార్ నందున్న అమ్మవారి శాలలో, అలాగే కల్లూరు నందు ఉన్న అమ్మవారి శాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ దంపతులను పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆడపడుచుల ఆత్మాభిమానం కోసం వాసవి మాత ఆత్మార్పణ చేసిన రోజు, ఈ రోజు అని తెలిపారు. ఆమెతో పాటు 102 మంది కూడా అగ్నికి ఆహుతై ఆత్మార్పణ చేశారని తెలిపారు. అందుకే ఆర్యవైశ్యులకు 102 గోత్రాలు ఏర్పడ్డాయని, ఆ గోత్ర నామాల ప్రకారమే సంప్రదాయ బద్ధంగా వివాహాలు చేసుకోవడం జరుగుతుందని టీజీ తెలిపారు.

ఆర్యవైశ్యులకు ఎంతో పవిత్రమైన అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్వహించ తలపెట్టడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా పెనుగొండలో జరిగే ఈ వేడుకలకు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి టీజీ భరత్ హాజరు కావడం హర్షించదగ్గ విషయమని

అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఆర్యవైశ్యులు అందరూ నియమ నిబద్ధతతో వ్యాపారాలు నిర్వహించుకుంటూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు టీజీ వెంకటేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వాయుగుండ్ల సుబ్బారావు, విఠల్ శెట్టి, సుబ్రహ్మణ్యం, శేషగిరి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాల గ్రామ టిడిపి నాయకుడు వెంకటరెడ్డి సోదరుని కుమార్తె

వివాహంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

పాములపాడు జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామ నాయకులు వెంకటరెడ్డి సోదరుని కుమార్తె వివాహ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రగూడూరు హరినాథ రెడ్డి, ఇస్కాల నాగలక్ష్మి రెడ్డి, కొత్తపల్లి మండల కన్వీనర్ నారపరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

రైల్వే బడ్జెట్ లో కర్నూలు జిల్లాకు నిధులు కేటాయించాలి

కర్నూల్ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి కొత్త రైల్వే లైన్లు, రైళ్లు వేయాలి.: సిపిఎం డిమాండ్

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)

ఈరోజు నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా సాధారణ బడ్జెట్ తో పాటు రైల్వే బడ్జెట్ లో కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం, కొత్త రైల్వే లైన్ల నిర్మాణం కొత్త రైళ్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ ముందు కర్నూలు జిల్లాకు రైల్వే బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ పాలకులు మారుతున్నారు తప్ప కర్నూలు జిల్లా భవిష్యత్తు మారడం లేదని కర్నూలు జిల్లా నుండి రాజధానికి వెళ్లాలంటే కనీసం ఒక ట్రైన్ కూడా లేకపోవడం కర్నూలు నగర ప్రజల దౌర్భాగ్యం అని ఆయన విమర్శించారు. ఈ జిల్లా నుండి ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు అయ్యారు ఏ ఒక్కరు కూడా ఈ జిల్లాలో ఒక ప్రధానమైన నగరాలకు కలుపుతూ ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం కోసం నామమాత్రపు కృషి కూడా చేయలేదని ఆయన ఘాటుగా విమర్శించారు. రైల్వే వేగన్ వర్క్ షాప్ ద్వారా వందలాది మందికి ఉపాధి కల్పిస్తామన్న నాటి ప్రభుత్వం యొక్క వాగ్దానాలు నేటికీ నెరవేరలేదని, 10 సంవత్సరాలు గడిచిన ఎక్కడ వేచిన గొంగళి అక్కడే ఉందని దానికోసం నిధులు కేటాయించడంలో బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ను త్వరగా పూర్తి చేయడంలో ఎందుకు వైఫల్యం చెందారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. ఉమ్మడి రాష్ట్రం గా ఉన్నప్పుడు కర్నూలు నుండి హైదరాబాద్కు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ నడపాలని కోరుతూ సిపిఎం మరియు ఇతర పార్టీలు పెద్ద ఎత్తున

సంవత్సరాల తరబడి పోరాటం చేయడం ఫలితంగా ఇంటర్సిటీ వచ్చిందని కానీ రాష్ట్రం విడిపోవడంతో మళ్లీ కర్నూల్ నగర ప్రజలకు రాజధాని కి వెళ్లాలంటే ఆర్టీసీ బస్సులు తప్ప వేరే మార్గం లేని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు దీని గురించి కనీసం ఆలోచన కూడా చేసే ఓపిక వాళ్లకు లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇలాంటి వాళ్లను గెలిపించడం ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. గతంలో మచిలీపట్నం ఎక్స్ప్రెస్ మరియు విశాఖపట్నం ఎక్స్ప్రెస్ కర్నూల్ నుండి నడిచే రైళ్లను ఎందుకు ఆపారు రైల్వే అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూల్ నుండి ఓర్వకల్ మీదగా నంద్యాలకు కొత్త రైల్వే లైన్ ఇస్తానన్న ప్రభుత్వ వాగ్దానం నేటికీ అమలు నోచుకోలేదని ఎందుకు పనులు ప్రారంభించలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. కనీసం ఈ బడ్జెట్ లోనైనా కర్నూలు జిల్లా నుండి రైలు నడపడం కోసం కొత్త రైల్వే లైన్లో వేయడం కోసం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎంపీలు మంత్రులు, కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. కర్నూల్ నుండి విజయవాడకు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ నడపాలని, కాచిగూడ టు గుంటూరు ఎక్స్ప్రెస్ విజయవాడ వరకు పొడిగించాలని, విశాఖపట్నం ఎక్స్ప్రెస్ మరియు మచిలీపట్నం ఎక్స్ప్రెస్ ను తిరిగి ప్రారంభించాలని, కర్నూల్ టు నంద్యాల ఓరకల్ మీదుగా ఉన్న రైల్వే లైన్ పనులు త్వరగా ప్రారంభించాలని, మంత్రాలయం నుండి శ్రీశైలం కు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని, కర్నూల్ నుండి బాంబే కు వెళ్లడానికి కొత్త ట్రైన్ వేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు దీని కోసం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని అలా కేటాయించేలాగా స్థానిక ప్రభుత్వాలు ఎంపీలు, మంత్రులు, అధికారులు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ అంజిబాబు మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో నైనా కర్నూలు జిల్లా రైల్వే అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాయిబాబా సుధాకరప్ప నర్సింలు విజయ్ రామకృష్ణ షరీఫ్ అబ్దుల్లా రాఘవేంద్ర నగేష్ ఆ రత్నమ్మ ప్రభాకర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, ప్రాంతీయ రుణ విస్తరణ కార్యక్రమం

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)

రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మన కర్నూలు జిల్లాలో 61 శాఖలతో రూ.5596 కోట్ల తో అధిక వ్యాపార వాటాను కలిగి ఉన్నదనీ, రుణాలలో రూ.2934 కోట్లతో అధిక వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ, అధిక పంట రుణాలు, స్వయం సహాయక బృంద రుణాలు మరియు వివిధ రకాల వ్యాపార రుణాలను అందచేస్తున్నది అని తెలిపారు. ఈ రుణాలే కాకుండా గృహ, వాహన, వ్యక్తిగత, విద్య మరియు ఆస్తి తనఖా రుణాలు అతి తక్కువ వడ్డీతో త్వరిత గతిన రుణాలు మంజూరు చేయటం జరుగుతుందని, ఉద్యోగస్తులకు ప్రత్యేక రాయితీ కలదని, కావున ఈ అవకాశాన్ని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు మరియు ప్రతి ఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.అంతేకాకుండా దీనిపై దృష్టి సారించేందుకు మన కర్నూలు జిల్లా లో మూడు సరళ రుణ కేంద్రాలను ప్రారంభించి అతి తక్కువ మరియు స్థిర వడ్డీ రేటుకే అత్యంత వేగంగా సరళ రుణ కేంద్రాల ద్వారా లిరూ.10.00 లక్షలు, అంతకంటే పైబడిన రుణాలను త్వరితగతిన మంజూరు చేయుటకు ఏర్పాటు చేయడం జరిగినది. రోజువారీ తగ్గింపు బాలన్స్ పై మాత్రమే వడ్డీ విధింపు. ఋణం తీసుకున్న తేదీ నుండి చివరి వరకు వడ్డీ మరియు %EMI% పెంచడం జరగదు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150 మంది ఖాతాదారులకు %MSME% రుణాలు రూ.6.75 కోట్లు మంజూరు చేయడం జరిగినది.నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతిసంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ నెల నుండి ఇవాలిటీ వరకు 24 కోట్ల గృహ, వాహన, విద్య) రుణాలను అతితక్కువ వడ్డీ మరియు ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న అత్యుత్తమ రుణ పథకాలు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రీజినల్ మేనేజర్, వివిధ శాఖల బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- నగరపాలక కమిషనర్, నియోజకవర్గ నోడల్ అధికారి ఎస్.రవీంద్ర బాబు.

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని నగరపాలక కమిషనర్, నోడల్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ హైస్కూల్, మామిదాలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కమిషనర్ పరిశీలించి, నమోదు ప్రక్రియను ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 117 ఉపసంహారణలో భాగంగా, విద్యార్థుల సంఖ్య బట్టి పాఠశాలల క్లస్టర్లుగా వర్గీకరణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కర్నూలు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను 10 క్లస్టర్లుగా విభజించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్లస్టర్‌కి ఒక ప్రధానోపాధ్యాయులు ఉంటారని, ఎంఈఓలు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ-2 విజయకుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

- వివిధ క్రీడల్లో విజేతలు వీరే - అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

మహానంది, జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):

క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి. కరుణ సాగర్ తెలిపారు. మహానంది వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వీర జయలక్ష్మి ఆధ్వర్యంలో మూడో రోజు క్రీడా పోటీలు పోటాపోటీగా సాగాయి. విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి. కరుణ సాగర్ మాట్లాడుతూ నిత్యం ఒత్తిడిలో ఉండే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందడంలో ప్రాధాన్యత ఇస్తాయన్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వీర జయలక్ష్మి మాట్లాడుతూ మహానంది వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరగడం, ఈ అవకాశాన్ని మాకు విశ్వవిద్యాలయం వారు ఇవ్వడం తమకు ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొన్నారని అభినందించారు.

మూడో రోజు విజేతలు వీరే:

మహానంది వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న వివిధ క్రీడా పోటీల్లో విజేతలను శుక్రవారం అసోసియేట్ డీన్ డాక్టర్ వీర జయలక్ష్మి ప్రకటించారు. అందులో భాగంగా బ్యాడ్మింటన్, 100 మీటర్స్(గర్ల్స్), షాట్ పుట్(గర్ల్స్) విభాగంలో ఊటుకూరు అగ్రి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజయం సాధించారన్నారు. క్యారమ్స్(బాయ్స్) విభాగంలో మార్టూరు, చెస్(బాయ్స్) అనకాపల్లి, టేబుల్ టెన్నిస్(బాయ్స్) మడకశిర, లాంగ్ జంప్(గర్ల్స్) రామగిరి, డిస్కస్ త్రో(గర్ల్స్) పొదలకూరు, వాలీబాల్ లో రంపచోడవరం విద్యార్థులు విజయం సాధించారని వివరించారు. మరికొన్ని క్రీడలు శనివారం కొనసాగుతాయని తదుపరి ఫైనల్ క్రీడా పోటీల విజేతల వివరాలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎల్. విజయ భాస్కర్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న హుండీ లెక్కింపు

శ్రీశైలం:: ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్):

ఈ రోజు (31.01.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 2,59,68,400/-నగదు రాబడిగా లభించింది.22 6 (09.01.2025 30.01.2025 సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 64 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారం, 3 కేజీల 170 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు- 590, చైనా యువాన్స్- 100, సౌదీ అరేబియా రియాల్స్ 5. కువైట్ దినార్స్ - 2, కెనడా డాలర్లు- 10, యూఏఈ దిర్హమ్స్ 1090, సింగపూర్ డాలర్లు -14, ఖత్తారు రియాల్స్ - 1, యూరోస్ - 5, మలేషియా రింగిట్స్ - 23, యూకే ఫౌండ్స్ - 45, ఆస్ట్రేలియా డాలర్లు %-% 240, రష్యా రూబెల్స్ -30 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

కీర్తన చిల్డ్రన్స్ హోంలో అన్నదానం చేసిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి.

కర్నూలు ప్రతినిధి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు కు చెందిన శ్రీకృష్ణ నగర్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి సాయి ప్రకాష్ మనవత్వాన్ని చాటుకున్నారు. కర్నూలు లోని వెంకటరమణ కాలనీలో ఉన్న కీర్తన పిల్లల అశ్రమంలో 35 మంది పిల్లలకు అన్నదానం చేశారు. ఉద్యోగం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయాలన్న ఉద్దేశ్యంతో కీర్తన ఆశ్రమం లో చిన్నారులకు సాయి ప్రకాష్ అన్నదానం చేశారు. సమాజంలో అందరూ బాగుండాలంటే ఉన్నవారు లేని వారికి తోచినంత సహయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సాయి ప్రకాష్ తల్లిదండ్రులు మదనగోపాల్, హైమావతి, సతీష్, 57 ఎస్సీ ఉపకులాల జాతీయ ఉపాధ్యక్షుడు సీజీ. శివయ్య పాల్గొన్నారు.

నంద్యాలలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవే లేదు

- ఎన్ ఎం డి ఫిరోజ్.

నంద్యాల జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్) :
నంద్యాల నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం క్రీడా సామాగ్రి, స్టేడియానికి మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక ట్రైనింగ్ కల్పించాలని తదితర అంశాలపై శాప్ చైర్మన్ రవి నాయుడు ని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్య దర్శి ఫిరోజ్ కోరారుగత వైసీపీ పాలకులు క్రీడాకారంగాన్ని నిర్వీర్యం చేస్తూ మౌలిక వసతులు కల్పించకుండా సరైన శిక్షణ అందించకుండా క్రీడాకారులను ప్రోత్సహించకపోవడంతో క్రీడా పోటీల్లో పాల్గొనాలంటే క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారులినంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా నంద్యాల పట్టణానికి విచ్చేసిన శాప్ చైర్మన్ రవి నాయుడుని తెలుగుదేశం పార్టీ నంద్యాల కార్యాలయంలో ఘనంగా స్వాగతించి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ సత్కరించారు
ఈ సందర్భంగ ఎన్ ఎండి ఫిరోజ్ శాప్ ఛైర్మన్ రవి నాయుడు తో కలిసి జిల్లా స్పోర్ట్స్ అకాడమీ డి ఎస్ ఏ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా క్రీడా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో శాప్ ఛైర్మన్ రవి నాయుడు తో మాట్లాడుతూ నంద్యాలలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవే లేదు, సరైన ప్రోత్సాహం అందితే జాతీయ అంతర్జాతీయ పథకాలు తెచ్చే సత్తా నంద్యాల క్రీడాకారులకు ఉందన్నారు. నంద్యాల నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం క్రీడా సామాగ్రి, స్టేడియానికి మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన , ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక ట్రైనింగ్ కల్పించాలని తదితర అంశాలపై ఛైర్మన్ కు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం చైర్మన్ మరియు జిల్లా క్రీడా అధికారులతో కలిసి ఇండోర్ స్టేడియం ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడా అధికారులు సిబ్బంది, క్రీడాకారులు, కోచ్ లు, ట్రైనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కొండారెడ్డి సేవలు ప్రశంసనీయం..

కర్నూలు ప్రతినిధి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్
డా.కొండా రెడ్డి సేవలు ప్రశంసనీయం.. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ.. డాక్టర్ కొండా రెడ్డి సేవల వల్ల సర్వీస్ లో ఎన్నో క్లిష్టమైన సర్జరీలు విజయవంతం అయ్యాయని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఁ% మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ కె . చిట్టి నరసమ్మ అన్నారు. శుక్రవారం మెడికల్ కాలేజీలో అనస్థీషియా ప్రొఫెసర్ డా.కొండారెడ్డి పదవి విరమణ సందర్భంగా ఏపీ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ సర్జరీలలో ప్రముఖ పాత్ర అనస్థీషియా విభాగందని డా.కొండారెడ్డి వల్ల ఆ విభాగానికి మంచి పేరు వచ్చిందని, పదవి విరమణ రోజు కూడా 2 సర్జరీలకు అనస్థీషియా, ఒక క్రిటికల్ కేసును డీల్ చేయడం జరిగిందని తెలుపుతూ వారి సేవలని కొనియాడారు. అనస్తిసియ ప్రొఫెసర్ కొండారెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వీసు తృప్తినిచ్చిందని తెలిపారు. సర్వీసు లో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలిపారు. గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ కొండా గారు ఒక సీనియర్ ప్రొఫెసర్ అని వారి డిపార్ట్మెంట్ కు జూనియర్ లకు అవసరమని రిటైర్మెంట్ తరువాత కూడా వారి సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్, డాక్టర్ రేణుక దేవి, ఏపీ జి డి ఏ డాక్టర్స్ డా దామాం శ్రీనివాసులు, డాక్టర్ మాధవి శ్యామల, డాక్టర్ బాల సారయ్య అనస్తీసియా విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

మహానంది, జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):
మహానందికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఈఓ శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో పర్యటించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గృహాలలో సేదతీరే భక్తుల కోసం దుప్పట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వాటర్ లీకేజీ కాకుండా మరమ్మత్తులు చేపడుతున్నామని అన్నారు. శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు

మహానంది, జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):
మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంత శర్మ, అర్చకులు ముందుగా శ్రీ కామేశ్వరీ, మహానందీశ్వర ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన వేలాది భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

: ఎమ్మెల్యే గిత్త జయసూర్య

: వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో వినూత్న ఆలోచన

: సీఎం చంద్రబాబు గారికి, మంత్రి లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు

నందికొట్కూరు, జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పేర్కొన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే జయసూర్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నరు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకం అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చున్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు..

ఏపీకి ప్రత్యేక హోదాపై ప్రశ్నించాలి

హోదా ఇవ్వకపోతే కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి : షర్మిల

అమరావతి,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షతణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించు కోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

ఫిబ్రవరి నుంచి ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా

యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై దేశ, విదేశాల్లో ఆసక్తి నెలకొంది. కెజిఎఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్‌ల తర్వాత ప్రశాంత్ నీల్ తెరకెక్కించబోయే ఈ సినిమాను 2026 జనవరి 9న విడుదల చేయాలని మేకర్స్ మొదట ప్లాన్ చేశారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా షూటిం గ్ ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో హృతిక్ రోషన్‌తో కలిసి వార్ 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇక ఎన్టీఆర్, నీల్ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇంకా పూర్తయ్యే దశలో ఉన్నాయి.సినిమా షూటింగ్‌ను ఫిబ్రవరి నుంచి ప్రారంభించి, అక్టోబర్ లేదా నవంబర్ లో పూర్తిచేయాలని ప్లాన్ చేస్తున్నారు. కానీ ప్ర శాంత్ నీల్ సినిమా చిత్రీకరణకు ఎక్కువ సమ యం తీసుకుంటాడు. గత చిత్రాల అనుభవాన్ని పరిశీలిస్తే సినిమా పూర్తవడానికి మరో 10, -12 నెలలు పట్టే అవకాశం ఉంది. అందుకే, 2026 సంక్రాంతికి ఈ ప్రాజెక్ట్ రావడం కష్టమేనని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రుక్మిణి వసంత్ కథానాయికగా నటించనున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మలయాళ స్టార్ టోవినో థామస్, బిజు మీనన్‌లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

సమ్మర్ బరిలో విశ్వంభర

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర' టాలీవుడ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు సృష్టిస్తోంది. ఈ సినిమాను దర్శకుడు వశిష్ఠ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. దీంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు రిలీజ్ చేస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాను తొలుత సంక్రాంతి 2025 కానుకగా రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. కానీ 'గేమ్ ఛేంజర్' రిలీజ్ కోసం ఈ మూవీ రిలీజ్ డేట్‌ను వాయి దా వేశారు. ఇక ఇప్పుడు సమ్మర్ బరిలో ఈ సినిమాను తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారట.ఈ సినిమాకు సంబంధించిన మేజర్ షూటింగ్ పార్ట్ పూర్తి అయింది. ఇప్పటికే ఈ సినిమాకు భారీ బడ్జెట్ అవుతుండటంతో ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ రేటుకు అమ్మాలని మేకర్స్ చూస్తున్నారట. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ రైట్స్ కోసం అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చాయి. ఇప్పుడు జీ స్టూడియోస్ కూడా విశ్వంభర చిత్ర యూనిట్‌తో చర్చలు జరుపుతోందట. ఒక్కసారి యూవీ క్రియేషన్స్ ఈ డీల్‌ను పూర్తి చేయగానే 'విశ్వంభర' రిలీజ్ డేట్‌ను ప్రకటించడం ఖాయమని అంటున్నారు.

నాకు పద్మభూషణ్ రావడం ఆలస్యం అయ్యింది అన్నారు : బాలకృష్ణ

తెలుగు నటుడు నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కిన విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. సినీ రంగంలో ఆయన చేసిన కృషికి గాను బాలయ్యను కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుతో సత్కరించింది. ఇక బాలయ్యకు పద్మా రావడంతో సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు విషెస్ తెలుపుతున్నారు. అయితే పద్మా అవార్డుని ప్రకటించడంపై బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ట్రస్ట్ యాజమాన్యం బాలకృష్ణని సత్కరించింది.ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. నాకు పద్మభూషణ్ రావడం అంటే అది నా చలన చిత్ర పరిశ్రమకు రావడమే. నా హిందూపూర్ ప్రజలకు రావడమే, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కు రావడమే అంటూ బాలకృష్ణ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత నాలుగు సినిమాలు హిట్ అవ్వడం.. ఆన్‌స్టాపబుల్ షోతో రీ ఎంట్రీ ఇవ్వడం.. ఇప్పుడు పద్మా అవార్డు కూడా రావడంతో బాలయ్య మరో మెట్టు ఎక్కేశాడు అంటూ కామెంట్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొందరు అయితే బాలకృష్ణకి పద్మభూషణ్ రావడం ఆలస్యం అయ్యింది అన్నారు. వాళ్లకి ఒకటే చెప్పాను. నేను ఎప్పుడు వాటి గురించి పట్టించుకోలేదు. నా పనే నాకు దైవం అంటూ బాలయ్య చెప్పుకోచ్చాడు.

భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12

లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.

ప్రభాస్ వంటకాలకు హీరోయిన్ ఫిదా

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది

డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామేత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్దతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.

బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలి

మహిళా,శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ ఏ.సూర్య కుమారి

కర్నూలు, ప్రతినిధి జనవరి 31: (రిపబ్లిక్ న్యూస్) బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలని, అన్ని శాఖలు బాల్య వివాహాలు అరికట్టడానికి సమన్వయంతో పని చేయాలని మహిళా,శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి పేర్కొన్నారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తహశీల్దార్లు, మండల విద్యా శాఖాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ,పోలీస్ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలనపై మహిళా,శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ఒక్క మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓ లు, గ్రామ పెద్దలు అందరూ సమిష్టి గా, సమన్వయంతో పని చేస్తేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు..పెళ్లి పీటల మీద ఆపడం కాదు..అంతవరకు రాకుండా చూడాలన్నారు..చిన్న వయసులో పెళ్లి చేయాలన్న ఆలోచన రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు..18సం.లు లోపు బాలికలను ఇబ్బంది పెడితే పోక్సో కేసు నమోదై, అబ్బాయిల జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలని, వారికి కావాల్సిన నైపుణ్యాలను నేర్పించాలని, వారిలో మనోధైర్యాన్ని నింపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ దూరంగా ఉన్న గ్రామాల్లో పిల్లల్ని పాఠశాలలకు తీసుకువెళ్లేందుకు ఎస్సీ, ఎస్టీ, ట్రాన్స్జెండర్, బీసీ లలో ఎవరికైతే ఎక్కువ సబ్సిడీ వస్తుందో, వారికి ఓమ్ని వాహనాలు ఇప్పించాలని సెక్రటరీ సూచించారు. పిల్లల డ్రాప్ ఔట్ సంఖ్య తగ్గడంతో పాటు, వాహనం ద్వారా ఉపాధి కల్పించినట్లు ఉంటుందన్నారు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఆరు నెలలుగా 746 బాల్య వివాహాలను నివారించడం జరిగిందన్నారు. బాల్య వివాహాల వల్ల పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండరని, ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్కూల్స్, వసతి గృహాల్లో 20 మందితో కలిపి అబ్బాయి, అమ్మాయిలకు వేరే వేరేగా గ్రూప్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు..క్షేత్ర స్థాయిలోపోలీస్ అధికారులు బాల్యవివాహాల నిర్మూలనపై శ్రద్ధ గా పని చేయాలని ఆమె సూచించారు..గ్రామ స్థాయిలో మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారని, ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సెక్రటరీ ఆదేశించారు..అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ఈ అంశంపై తప్పనిసరిగా మాట్లాడాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు..జిల్లాలో పేదరికం, వలసలు, మూఢనమ్మకాలు, అభద్రత భావం, తక్కువ అక్షరాస్యత వంటి కారణాలతో బాల్య వివాహాలు జరుగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు...

ఈ ఏడాది 64 బాల్య వివాహాలను ఆపడం జరిగిందన్నారు.. బాల్య వివాహాలకు సంబంధించి పూర్తిస్థాయి వివరాలను తీసుకుని విశ్లేషణ చేస్తున్నామని, అందుకు సంబంధించిన నివేదికను త్వరలో సమర్పిస్తామని కలెక్టర్ సెక్రటరీ కి వివరించారు.. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న 5 మండలాలైన ఆదోని, ఎమ్మిగనూరు, గోనెగండ్ల , మంత్రాలయం, సి.బెళగల్ మండలాలను హై రిస్క్ మండలాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ మండలాలలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.., 17, 18, 19 ఏళ్ల వయసు ఉన్న వారిలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగాయని, ఇందులో బడి మధ్యలో మానేసిన కూడా ఉన్నారన్నారు.. అప్పర్ ప్రైమరీ పాఠశాల 7 వ తరగతి వరకు ఉంటుందని, 8వ తరగతికి పాఠశాల మారాలంటే 2 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సిన అవసరం ఉంటుందని, అందువల్ల బడి మాన్పించి, బాల్య వివాహాలు చేయడం జరుగుతోందన్నారు.. ఆడపిల్ల అని అభద్రతా భావం, బాధ్యత తీర్చుకోవాలి అనే ఉద్దేశ్యంతో కూడా చిన్న వయస్సులోనే పెళ్ళిళ్లు చేస్తున్నారని తెలిపారు.. తల్లి దండ్రులతో పాటు పిల్లలు కూడా వలసలు వెళ్తున్నారని, తద్వారా పిల్లలు డ్రాప్ ఔట్ అవ్వడమే కాకుండా సీజనల్ వసతి గృహాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 35 ప్రారంభించడం జరిగిందని, మరో 12 తెరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు గాను గ్రామ స్థాయిలో 682 గ్రామ కమిటీ లను చేశామన్నారు. చట్టంపై అవగాహన, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ 159 అవగాహన సదస్సులను నిర్వహించామన్నారు.. అదే విధంగా స్టేక్ హోల్డర్ లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించామని, ఎనిమిది ఎఫ్ఐఆర్లను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ఫిల్మ్ స్కిట్, పబ్లిసిటీ , ర్యాలీ ల అవగాహన కల్పిస్తున్నామన్నారు..స్వయం సహాయక సంఘాలను కూడా ఇందులో భాగస్వాములను చేశామని, పాఠశాలల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు..

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సర్వే ప్రకారం భారతదేశంలో బాల్య వివాహాల శాతం 23 ఉండగా, ఆంధ్ర రాష్ట్రంలో 29.3 శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయని, రాష్ట్ర సరాసరి కన్నా ఎక్కువ శాతం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 37 శాతం బాల్య వివాహాలు నమోదు అవుతున్నాయన్నారు. గత అనేక సంవత్సరాలుగా బాల్య వివాహాలను రూపుమాపేందుకు కృషి చేయడం జరుగుతోందని కానీ ఐసిడిఎస్ శాఖ ఒక్కదాని వల్ల బాల్య వివాహాల నివారించలేరని, అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ బాల్య వివాహాలను నిర్మూలించాలని సూచించారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో ప్రధాన అంశం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అని, ఈ దిశగా అన్ని శాఖల అధికారులు బాల్య వివాహాలను రూపుమాపేలా కృషి చేయాలని డైరెక్టర్ తెలిపారు..

అనంతరం కిషోరి బాలిక స్వేచ్ఛ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి రోహిణి, యూనిసెఫ్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, జిల్లా అధికారులు, తహసిల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య అధికారులు, అంగన్వాడి సిడిపివోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలను పూర్తిచేస్తాం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

బేతంచర్ల/నంద్యాల, జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ :- బేతంచర్ల మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, ఐటిఐ కాలేజీ, వాల్మీకి భవనం, ఎంఎస్ఎంఈ భవన యూనిట్లు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ తదితర పనులు దాదాపు పూర్తి కావచ్చాయని అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.శుక్రవారం బేతంచెర్ల మండలంలోని అసంపూర్తిగా ఉన్న భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 36 కోట్లతో నిర్మిస్తున్న బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, ఐదున్నర కోట్లతో నిర్మిస్తున్న ఎంఎస్ఎంఈ భవన యూనిట్, ఏడున్నర కోట్లతో నిర్మిస్తున్న ఐటిఐ జూనియర్ కాలేజీ, రెండు కోట్ల నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ వాల్మీకి భవనము, 80 లక్షలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని పెండింగ్లో ఉన్న బిల్లులను ప్రభుత్వానికి నివేదించి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కలెక్టర్ తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో 148 టాయిలెట్లకు రన్నింగ్ వాటర్, త్రాగునీటి వసతి కల్పించామన్నారు, విద్యుత్ బిల్లులు పెండింగ్లో ఉన్నప్పటికీ విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించామన్నారు. పాఠశాలలో చదువుతున్న 441 మంది పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిని దత్తత తీసుకొని 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ :- స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ సహకార సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాలపై సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, పర్యావరణ అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారి లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఇందుకు పశుసంవర్ధకం, వ్యవసాయం, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, జిల్లా పరిషత్, సివిల్ సప్లైస్ తదితర శాఖలు సహకర సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాలని సూచించారు.

అనంతరం కోపరేటివ్ సొసైటీ బ్యాంకు ద్వారా ఐదు మంది రైతులకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు చొప్పున పంట రుణాలు చెక్కులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు

4న మహానందికి దేవదాయ శాఖ మంత్రి రాక...?

మహానంది, జనవరి 31,(రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫిబ్రవరి 4న మహానందికి వస్తున్నట్లు సమాచారం. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీన శ్రీశైలం క్షేత్రానికి వస్తున్న ఆయన అక్కడ శివరాత్రి ఏర్పాట్లపై సమావేశం అనంతరం మరుసటి రోజు మహానంది ఆలయానికి వస్తున్నట్లు తెలిసింది. మంత్రి రాక నేపథ్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే దేవస్థానం ఉద్యోగులు అందరికీ గుర్తింపు కార్డులు అందించేందుకు ఉద్యోగుల ఫోటోలు సేకరించి, గుర్తింపు కార్డులు తయారు చేయించే పనిలో ఉన్నారు.

ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం తీవ్ర ఆగ్రహం

హాఫ్‌మైండ్‌తో పనులు చేయొద్దని సూచన

అమరావతి,జనవరి 31, రిపబ్లిక్ న్యూస్: :ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2058వ సంవత్సరం లోపు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అమృతధార పథకం చేపట్టినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా 46 మండలాల్లోని గ్రామాలకు తాగునీరు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అమృతధార పథకం కోసం రూ.8400 కోట్ల నిధులు విడుదల చేసినట్లు గుర్తుచేశారు. అమృతధార పథకం కోసం డీపీఆర్‌లు సిద్ధం చేయడంలో ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టంగా లేని రిపోర్ట్ ప్రభుత్వానికి అధికారులు ఇచ్చారని.. ఇలాంటి ధోరణిని వారు వెంటనే మార్చుకోవాలని హెచ్చరించారు. హాఫ్ మైండ్ వర్క్ చేయొద్దని మందలించారు. అధికారులు పనిలో నిమగ్నమై సరైన డీపీఆర్ పంపించాలని అన్నారు. అధికారులకు తెలిసిందే రూల్ అనేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు ఇచ్చే రిపోర్ట్‌పై శనివారం క్యాబినెట్‌లో తాను వివరించాల్సి ఉంటుందని అన్నారు. సమగ్రత లేని రిపోర్ట్‌తో ప్రాజెక్ట్ పనులు మధ్యలో ఆగిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అధికారులు కేత్ర స్థాయిలో ప్రాజెక్ట్‌లను పరిశీలించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిగా వినియోగించుకోకపోతే వృథా అవుతాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గ్రామీణ వ్యవస్థను మెరుగు పరచడం, శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించడం అమృతధార పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు

ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

ఒక్కరోజే 11వందలు పెరిగి రూ.84,900కి చేరిక

న్యూఢిలీ జనవరి 31, రిపబ్లిక్ న్యూస్ బంగారం ధర పరుగులు పెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మొదలైన వేళ ప్రజలకు షాక్ ఇస్తోంది. పుస్తెలు చేయించడం కూడా కష్టమే అన్న తీరులో ధరలు దౌడు తీస్తున్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం ధర సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఒక్క రోజులోనే రూ.1100 పెరిగి దేశ రాజధాని దిల్లీలో రూ.84,900కి చేరింది. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు రెక్కలు రావడానికి కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ పేర్కొంది. దేశీయంగా జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉండగా.. నెల చివరకు రూ.5,510 మేర పెరగడం గమనార్హం. అటు కిలో వెండి ధర సైతం రూ.95 వేలు దాటింది. గురువారం వెండి కిలో రూ.94,150గా ఉండగా.. ఒక్కరోజులో ఏకంగా రూ.850 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2800 డాలర్ల మార్కు దాటి ఇంట్రాడేలో 2859 డాలర్లకు ఎగబాకింది. అదే సమయంలో మన రూపాయి బలహీనంగా ఉండడం బంగారం ధర పెరుగుదలకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇప్పటికే భారీగా క్షీణించింది. దీన్ని అడ్డుకొనేందుకు, బంగారం దిగుమతులను నిరుత్సాహ పరిచేందుకు దిగుమతి సుంకాన్ని వచ్చే బ్జడెట్లో పెంచుతారనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉంది. అందువల్ల ధర మరింత పెరుగుతుందనే అంచనాతో కొనుగోలు చేసి ఉంచుతున్నారని అనలిస్టులు చెబుతున్నారు. ఒకవేళ ఎలాంటి మార్పులూ లేకపోతే బంగారం ధరలు దిగి రావొచ్చు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరిస్తుండడంతో వాణిజ్య యుద్ధ భయాలు ఉన్నాయి. ఇవి కూడా పసిడి ధర పెరిగేందుకు కారణం కావొచ్చని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com